


# మనం వరంగల్
## ఉమ్మడి జిల్లా అనుబంధం

శుక్రవారం, సెప్టెంబర్ 29, 2023 పేజీలు :


### మరొక్కసారి అవకాశం ఇవ్వండి

# అభివృద్ధి చేసి చూపిస్తా

- అవినీతిపరుడిని కాదు ఎవరైనా అంటే నిరూపిస్తే నేలకు ముక్కు రాస్తా
- నాకు రాజకీయ జన్మనిచ్చిన స్టేషన్ ఘన్పూరును మర్చిపోను
- శివునిపెల్లి గ్రామం అంటే నాకు ప్రాణం
- మాజీ ఉపముఖ్యమంత్రి బిఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి

**స్టేషన్ఘన్పూర్, సెప్టెంబర్ 28, మనం న్యూస్ :** స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గం ప్రజలు నాకు 1994లో అవకాశం ఇచ్చి నన్ను గెలిపించారు ఎంతో అభివృద్ధి చేశాను ఎన్నో మంత్రి పదవులు చేపట్టారు ఎప్పుడు చేయిజాజి ఆశించలేదు మరొకసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా మున్సిపాలిటీ ఏర్పాటు చేస్తా నేనేంటో నిరూపిస్తా అవినీతిపరులను కాను ఎవరైనా నిరూపిస్తే అది నిజమైతే నేలకు ముక్కు రాస్తా రాజకీయ జన్మనిచ్చిన స్టేషన్ ఘన్పూర్ ఎప్పుడు మర్చిపోను శివుని పల్లి గ్రామం అంటే నాకు ప్రాణం ఎంతోమంది వ్యాపారస్తులు సర్పంచులు మాజీ ఎంపిటిసిలు నాకు అన్నదండలుగా నిలిచారు వారందరి నేనెప్పుడూ గుర్తుపెట్టుకుంటాను రానున్నది గడ్డుకాలం -మిగతా 7లో



### మిలాద్ ఉన్ నబి సందర్భంగా

## మహా అన్నదానంలో పాల్గొన్న ఎమ్మెల్యే నరేందర్




**వరంగల్, సెప్టెంబర్ 28, మనం న్యూస్ :** మిలాద్-ఉన్-నబి సందర్భంగా శంభునిపేట జంక్షన్ లో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేందర్ మిలాద్ ఉన్ నబీ పండుగను పురస్కరించుకుని ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. మహమ్మద్ ప్రవక్త బోధనలైన శాంతి, కరుణ, ధార్మిక చింతన, దాతృత్వం, ఐకమత్యం, సర్వ మానవ సమానత్వం ప్రపంచమంతా వెల్లివిరియాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. అనంతరం తవక్కల్ -మిగతా 7లో



### తెలంగాణ వైద్యరంగం

# దేశానికే ఆదర్శం







- రాష్ట్ర వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు
- రూ 183 కోట్ల వ్యయంతో వైద్య కళాశాలకు, రూ 33 కోట్లతో నిర్మించనున్న క్రిటికల్ కేర్ సెంటర్ పనులకు శంకుస్థాపన.
- నర్సంపేట లో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రులతో కలిసి పాల్గొన్న హరీష్ రావు

వరంగల్, సెప్టెంబర్ 28, మనం ప్రతినిధి : తెలంగాణ వైద్య రంగం దేశానికి ఆదర్శంగా నిలిచిందని వైద్య,ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు అన్నారు. గురువారం రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు, రాష్ట్ర మంత్రులు సత్యవతి రాథోడ్, ఎర్రబెల్లి దయాకర్ రావు లతో కలిసి నర్సంపేట లో పర్యటించారు.రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే 183 కోట్లతో మంజూరు చేసిన వైద్య కళాశాల నిర్మాణ పనులకు, రూ 23 కోట్లతో నిర్మించనున్న క్రిటికల్ కేర్ సెంటర్ నిర్మాణ పనులకు మంత్రి హరీష్ రావు శంకుస్థాపన చేశారు. అనంతరం నర్సంపేట మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ లో లబ్ధిదారులకు గృహలక్ష్మి, దళిత బంధు, వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లు, మినీ డైరీ పైలెట్ ప్రాజెక్ట్ క్రింద లబ్ధిదారులకు (2 గేదెలు చొప్పున) పంపిణీ, పత్రాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు మాట్లాడుతూ-మిగతా7లో



## న్యూజెర్సీలోని జెఎఫ్ఎంటిసిలో

# దేవునికి మహిమకరంగా జరిగిన రివైవల్ మీటింగ్స్








శ్రీనగర్ కాలనీ, మనం న్యూస్ : 23 సెప్టెంబరు 22 నుండి 24 వరకు న్యూజెర్సీలోని JFMTCలో జరిగిన రివైవల్ మీటింగ్స్ దేవుని నామానికి మహిమకరంగా జరిగాయి. అనేకులు వివిధ రాష్ట్రాలనుండి మీటింగ్స్‌లో పాల్గొని దేవుని వాక్యమును విని ఆత్మలో ఆనందించారు. దైవజనులు డా. జాన్‌వెస్లీగారు వ్యక్తిగతంగా అందరిని కలుసుకొని ప్రత్యేకంగా ప్రార్థించారు. రివైవల్ మీటింగ్స్ ఏర్పాటు చేసిన పాస్టర్ శ్రీకాంత్ గారికి కృతజ్ఞతలు. దేవుడు వారి పరిచర్యను దీవించునట్లుగా ప్రార్థించండి.

## బాప్టిస్ట్ చర్చి స్త్రీల సదస్సులో

# అద్భుత వాఖ్యం అందించిన షారోన్ షకీనా గ్లోరి కాలేబ్

తార్నాక , మనం న్యూస్ : తార్నాక శాంతినగర్ బాప్టిస్ట్ చర్చిలో స్త్రీల సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై అద్బుతమైన వాఖ్యం అందించిన బెరాక మినిస్ట్రీస్ సిస్టర్ షారోన్ షకీనా గ్లోరీ కాలేబ్. ఈ సదస్సులో అనేకులు ఆత్మలో బలపడ్డారు.





## నవచేతన సంచార

# పుస్తకాలయం ప్రదర్శన ప్రారంభోత్సవం

కోరుట్ల, సెప్టెంబర్ 28 మనం న్యూస్: జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని పాత మున్సిపల్ కార్యాలయం వద్ద నవచేతన సంచార పుస్తకాలయం ప్రదర్శన (మొబైల్ బుక్స్ వ్యాన్) ను కోరుట్ల టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అన్నం అనిల్, కోరుట్ల మున్సిపల్ కమిషనర్ టి.రాజేశ్వర్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముక్కెర చంద్రశేఖర్ తో కలిసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచానికి సంబంధించిన, వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన, జ్ఞానానికి సంబంధించిన, చైతన్యానికి సంబంధించిన అన్నిటికీ మూలాధారం ఒక పుస్తకమే కాబట్టి ప్రతి ఒక్కరు పుస్తకాలు చదవాలని కోరారు. పుస్తకాలు చదవడం ద్వారా ప్రపంచ విజ్ఞానం తెలుసుకోవచ్చని పుస్తకాలు ప్రతి మనిషిని ఉత్తమంగా తీర్చిదిద్దుతాయని ప్రపంచ విజ్ఞానాన్ని పెంపొందిస్తాయని మంచి నడవడకని నేర్పుతాయని వారు అన్నారు. ఈ మధ్యకాలంలో ప్రజలు సెల్ ఫోన్ మోజులో పడి పుస్తకాలు చదవడంలో చాలా వెనుకబడి పోతున్నారని వాస్తవంగా ఒక సెల్ ఫోన్ లో 30 శాతం సమాచారం మాత్రమే ఉంటుందని పుస్తకంలో 100 శాతం సమాచారం ఉంటుందని అనుభవత పురమైన రచయితల అనుభవాలు జ్ఞాపకాలు వారిచే సందేశం ప్రజలకు ఎంతగానో ఉపయోగపడతాయని ప్రతి ఒక్కరు పుస్తకాలు చదవాలని కోరారు. ప్రజలకు,పాఠకులకు వినోదానికి విజ్ఞానానికి ఎంతగానో ఉపయోగపడే పుస్తకాలు ఎక్కడికో దూర ప్రాంతాలకు వెళ్లి తెచ్చుకునే ఇబ్బంది కలగకుండా మన కోరుట్ల పట్టణానికి విచ్చేసి మనకు కావాల్సిన పుస్తకాలు పాఠకులకు అందిస్తున్నందుకు అభినందిస్తున్నామని వారు అన్నారు. ఈ సందర్భంగా నవచేతన విజ్ఞాన సమితి సంచార పుస్తకాలయ సిబ్బంది వారు మాట్లాడుతూ మన పుస్తకాలయంలో విజ్ఞానం, వినోదం, సైన్స్, సాహిత్యం, బాలల కథలు, నవలలు, గణితం, ఆధ్యాత్మికం, పర్సనాలిటీ, సాంకేతిక, సామాజిక శాఖలకు చెందిన పుస్తకాలు పిల్లలకు, పెద్దలకు ప్రతి ఒక్కరికి పుస్తకాలు లభిస్తాయన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలోకి రాయపర్తి కాంగ్రెస్ నాయకుల చేరిక

### -కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి ఎర్రబెల్లి



**రాయపర్తి, సెప్టెంబర్ 28, మనం న్యూస్ :** పాలకుర్తి నియోజకవర్గం, రాయపర్తి మండలం శివరామపురం (ఆర్ అండ్ ఆర్ కాలనీ) కి చెందిన కాంగ్రెస్ నాయకులు చెడుపాక సుమన్, ప్రభాకర్, చిన్న సోమయ్య, సంపత్, సోమిరెడ్డి, యాకయ్య తదితరులు బిఆర్ఎస్ పార్టీలో చేరగా రాష్ట్ర పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పార్టీ కండువా కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి పార్టీలో కొత్తగా చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని వారికి హామీ ఇచ్చారు.

## గణేషుని నిమజ్జన ఏర్పాట్లను పర్యవేక్షించిన ఎమ్మెల్యే నన్నపునేని



**వరంగల్ టౌన్, సెప్టెంబర్ 28, మనం న్యూస్ :** గణపతి నవరాత్రులు ముగించుకొని నిమజ్జనం సందర్భంగా బుధవారం అర్ధరాత్రి చిన్న వడ్డేపల్లి, ఉర్సు చెరువుల వద్ద ఏర్పాట్లను వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ దంపతులు దగ్గరుండి పర్యవేక్షించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకూడదని, ప్రశాంతంగా నిమజ్జనం జరిగేలా చూడాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంట స్థానిక కార్పొరేటర్లు, ముఖ్య నాయకులు ఉన్నారు

## భక్తులకు ఉప్మా ప్రసాదం వితరణ చేసిన ఎమ్మెల్యే నరేందర్



**వరంగల్ మట్టెవాడ, సెప్టెంబర్ 28, మనం న్యూస్ :** గణపతి నవరాత్రులు ముగించుకొని గణపతిని గంగమ్మ ఒడిలోకి చేర్చు భక్తుల కోసం మండిబజార్ లో వాసవి గణపతి పరపతి సంఘం వారి ఆధ్వర్యంలో ఉప్మా పంపిణీ కార్యక్రమానికి వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హాజరై భక్తులకు ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా పరపతి సంఘ గౌరవ అధ్యక్షుడు దుబ్బ శ్రీనివాస్, అధ్యక్షులు ఎర్ర ప్రకాశం తదితరులు ఎమ్మెల్యే వెంట ఉన్నారు

# చిల్పూర్ మండలంలో ఘనంగా గణపతి నిమజ్జనోత్సవం



**చిల్పూర్, సెప్టెంబర్ 28, మనం న్యూస్ :** గణపతి నవరాత్రుల ను పురస్కరించుకొని చివరిరోజైన గురువారం మండలంలోని అన్ని గ్రామాలలో గణపతి నిమజ్జనోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండలంలోని ప్రతి గ్రామంలో ఈనెల 19 న వినాయక చవితి సందర్భంగా ఆయా గ్రామాలలో వాడవాడలో మండపాలు ఏర్పాటు చేశారు. ఏర్పాటు చేసిన మండపాలలో వినాయక ఉత్సవ కమిటీ ల ఆధ్వర్యంలో ఆయా మండపాలలో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసి తొమ్మిది రోజులపాటు ఉదయం, సాయంత్రం వేద బ్రాహ్మణోత్తములచే అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు. తొమ్మిది రోజులపాటు సాగిన నవరాత్రి ఉత్సవాలను ముగించుకొని గురువారం వినాయక విగ్రహాలను నిమజ్జనం చేశారు. మండలంలోని గ్రామాలలో ఏర్పాటుచేసిన మండపాల వద్ద నిర్వాహకులు ప్రతిరోజు సాంస్కృతి క కార్యక్రమములతో పాటు వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా గ్రామాలలో భక్తజనులు వినాయక మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించేందుకు ముందుకు రాగా ఉత్సవ కమిటీ నిర్వాహకులు మండపాలకు హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. మండలంలోని పలు గ్రామాలలో అక్కడక్కడ బుధవారం నిమజ్జనం చేయగా, మండలంలోని అన్ని గ్రామాలలో పూర్తిస్థాయిలో గురువారం నిమజ్జనం చేశారు. నిమజ్జన కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్ హెచ్ ఓ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ఇంటి స్థలం దక్కేవరకు మీ పోరాటంలో మేముంటాం

**-ఎంపి డాక్టర్ వి శివదాసన్**
**-భూ పోరాటాలను ఉధృతం చేస్తాం...**
**-వ్యకాస రాష్ట్ర అధ్యక్షులు జి. నాగయ్య**



**వాజేడు, సెప్టెంబర్ 28, మనం న్యూస్ :** గత 18 రోజులుగా వాజేడు గ్రామంలోని సర్వే నెంబర్ 11 లో ఇంటి జాగా కోసం పోరాటం చేస్తున్న పేదలకు ఇంటి స్థలాలు దక్కేంతవరకు పేదల వెంట ఉంటామని ఎంపీ డాక్టర్ వి శివదాషన్ ఉద్ఘాటించారు.గురువారం నాడు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కూలీ రేట్లు ఉపాధి అవకాశాలు భూ సమస్య అంశాలపై గ్యానం వాసు అధ్యక్షతన జరిగిన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.పేదలకు భూములు ఇవ్వడానికి ముందుకు రాని ప్రభుత్వాలు అంబానీకి ఆదాని కార్పోరేట్ శక్తులకు రియల్ ఎస్టేట్ వ్యాపారులకు చాకచక్యం ప్రభుత్వ భూములు అంటగడుతుందని సాధారణ ఎస్టీ, ఎస్సీ బీసీ పేదలకు ఇంటి జాగా ఇవ్వడానికి సుముఖతంగా లేకపోవడం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏ వైపు ఉన్నాయో పేదల ఆలోచించాలని కోరారు 18 రోజులుగా పోరాటం చేస్తున్న పేదల దగ్గరికి ఎర్రజెండా పార్టీ వాళ్లు తప్ప ఏ పార్టీ వారైనా కన్నెత్తి చూడకపోవడం బీజేపీ, బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు పేదల పట్ల వారి వైఖరి స్పష్టం అవుతుందన్నారు. ఇదే స్థలాన్ని పెట్టుబడిదారులు ఆక్రమిస్తే అధికారులు ప్రభుత్వం వెంటనే చేరుకొని పంపకాలు చేపట్టేదని అదేవా చేశారు. కేంద్ర ప్రభుత్వం పెట్టుబడిదారులకు లక్షల కోట్ల రూపాయలు రాయితీలు ప్రకటిస్తూ పేదలపై రోజువారీగా నిత్యవసర వస్తువుల ధరలు నిరంతరం పెంచుతూ దోపిడీ చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారుకేంద్రం పెంచుతున్న నిత్యవసర వస్తువుల ధరలు అనుగుణంగా వ్యవసాయ కూలీలకు కూలి రేట్లు అందడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. కేరళలో ప్రతి ఒక్క వ్యవసాయ కార్మికులకు 1600 రూపాయలు పెన్షన్ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని అక్కడ ఉన్న ఎర్రజెండా ప్రభుత్వం పేదలందరికీ డబల్ బెడ్ రూమ్ ఇళ్లను కట్టించి ఇచ్చిందని గుర్తు చేశారు. తెలంగాణలో ఎన్నికల వచ్చిన సమయంలోనే పేదలు గుర్తుకొస్తారని, పేద ప్రజల ఎల్లవేళలా ఎర్రజెండా మాత్రమే అండగా ఉంటుందని అన్నారు. అంబానీ ఆదానికి వేల ఎకరాలు కట్టబెడుతున్న ప్రభుత్వం పేదలకు ప్రభుత్వ భూములు ఎందుకు పంచటం లేదు చెప్పాలని అన్నారం. ప్రజాస్వామ్యంలో పెట్టుబడిదారులకైనా పేదలకైన ఒకే హక్కు ఉంటుందని పేర్కొన్నారు ఈ పోరాటాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి తాను లేఖ రాస్తానని పోరాటం విజయవంతం అయ్యే వరకు తమ వంతు సహాకారాలు ఎల్లవేళలా అందిస్తానని హామీ ఇచ్చారు. భూ పోరాటాలు ఉదృతం చేస్తాం...జి నాగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు.తెలంగాణ రాష్ట్రంలో రానున్న కాలంలో భూ పోరాటాలు ఉధృతంగా నిర్వహిస్తామని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి నాగయ్య పిలుపునిచ్చారు. సదస్సులో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పేదలకు పంచడానికి ప్రభుత్వం దగ్గర 7:30 లక్షల మిగులు భూములు ఉన్నాయని పేదలను గుర్తించి పేదలకు భూములు పంచాలని లేకపోతే తమ ఆధ్వర్యంలో ఇళ్లస్థలాలు, భూ పోరాటాలు ఉధృతంగా చేపడతామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికే 67 కేంద్రాలలో లక్షలాది మంది ప్రజలు ఇంటి స్థలాలను ఆక్రమించుకొని ఇళ్ల నిర్మించుకున్నారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు పాలక పార్టీలు పేదల మధ్య ఐక్యతను దెబ్బతీయడానికి అనేక కుయుక్తులు పడతారని పేదలందరూ ఐక్యతతో ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు జి నాగయ్య, వెంకట రాములు, రాష్ట్ర నాయకులు మచ్చ వెంకటేశ్వర్లు , పోన్నం వెంకటేశ్వర్లు, కనకయ్య రైతు సంఘం నాయకులు సూడి కృష్ణారెడ్డి.. సిపిఎం పార్టీ వాజేడు, వెంకటాపురం, ఏటూర్నాగారం మండల కార్యదర్శిలు కొప్పుల రఘుపతి, కుమ్మరి శీను, ఎండి దావూద్, నాయకులు జజ్జరి దామోదర్, బచ్చల కృష్ణ బాబు, దేవయ్య, తోలేం ముత్తయ్య, చిన్న సౌమ్య, గొంది రాజేష్, సంతోష్, కృష్ణబాబు తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**నర్మెట్ట, సెప్టెంబర్ 28, మనం న్యూస్ :** స్వచ్ఛత లో భాగంగా గురువారం మండల కేంద్ర గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో మహిళా సంఘాలకు మహిళలకు పరిశుభ్రత పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.పరిసరాల శుభ్రతతో పాటు వ్యక్తిగత శుభ్రత పాటించాల న్నారు ఇంటిపక్కల నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని నీరు నిల్వ ఉన్నట్లయితే తొలగించుకోవాలని సూచించారు. వేడి పదార్థాలనే తీసుకోవాలన్నారు.జ్వరాలు వచ్చినట్లయితే వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి చికిత్స చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పొన్నం బాలకృష్ణ ముక్కెర మహేందర్ ధనలక్ష్మి వివో అధ్యక్షురాలు ఏ గీత పాతూరి రాధిక అంగన్వాడి టీచర్ విజయలక్ష్మి సుజన ఆశా వర్కర్లు చంద్రకళ మంగా శ్యామల వివో ఏలు లతా కల్పన రంజిత్ రజిత మహిళా సంఘాల సభ్యులు గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ ఒడిలోకి గణపతులు...

### -అన్ని ఏర్పాట్లు చేసిన జిల్లా అధికార యంత్రాంగం



**లింగాల ఘనపురం, సెప్టెంబర్ 28, మనం న్యూస్ :** నవరాత్రులు పూజలు అందుకున్న గణపతులు బుధవారం. గురువారం రోజులలో గంగమ్మ ఓడిలోకి చేరారు. మండలంలోని నెల్లుట్ల గ్రామంలో పెద్ద చెరువులో వినాయకుల నిమజ్జనలకు జిల్లా అధికార యంత్రాంగం భారీ ఏర్పాట్లు చేశారు. ఏలాంటి అవంచనీయ సంఘటనలు జరుగకుండా పోలీస్ యంత్రాంగం భారీ బందో బాస్ ఏర్పాటు చేశారు. నిమజ్జన స్థలానికి జిల్లా కలెక్టర్ శివలింగయ్య సందర్శించారు.భక్తులకు ప్రశాంత వాతావరణం లో నిమజ్జనలు చేసుకోవాలని సూచించారు. గురువారం కూడా గణపతులను నిమజ్జనలు చేశారు. లింగాల ఘపురంలో పాత చెరువులో మట్టి వినాయకుడిని చిన్నారులు నిమజ్జనం చేశారు.



## పిహెచ్‌సి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**నర్మెట్ట, సెప్టెంబర్ 28, మనం న్యూస్ :** మండల కేంద్రంలోని ఆశపేట మాన్సింగ్ తండాలలో గురువారం ఉచితంగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్టి మల్లయ్య ఆర్ఎం భాగ్య మాట్లాడుతూ వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. రెండు గ్రామాలలో మొత్తం 75 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. 18 మందికి జర బాధితులకు రక్త పరీక్షలకు నిర్వహించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం సరిత విజయశాంతి అంగన్వాడీ టీచర్లు సరూప రాణి లలిత పాల్గొన్నారు

# టెట్ ఉత్తీర్ణతకు గడువు విధించాలి

**-ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలి**
**-ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు ప్రక్రియ కొనసాగించాలి**
**-టిపిటీఎఫ్ జిల్లా శాఖ**



**జనగామ, సెప్టెంబర్ 28, మనం ప్రతినిధి :** పాఠశాలల విద్యారంగం ఖాళీలతో కునరిల్లి పోతున్నందిన ప్రభుత్వం పాఠశాల విద్యా రంగ అవసరాలు, విద్యార్థుల శ్రేయస్సు దృష్టిలో పెట్టుకొని ప్రస్తుతం సీనియారిటీ మేరకు సెకండరీ గ్రేడ్ సమాన స్థాయి ఉపాధ్యాయులకు, స్కూల్ అసిస్టెంట్లుగా ప్రమోషన్లు కల్పించి టెట్ పరీక్ష రెండవ పేపర్ ఉత్తీర్ణత పొందడానికి గడువు ఇవ్వాలని టిపిటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ అర్హత పరీక్ష పేపర్ 2 ఉత్తీర్ణులైన వారికే స్కూల్ అసిస్టెంట్ పదోన్నతులు ఇవ్వాలని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చిన నేపథ్యంలో టిపిటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ జాతీయ ఉపాధ్యాయ విద్యా మండలి ఉత్తర్వులు మేరకు ఆగస్ట్ 2010 కి ముందే సర్వీసులో చేరిన ఉపాధ్యాయులకు టెట్ ఉత్తీర్ణత మినహాయించబడిందని, ఆ తర్వాత ప్రత్యక్ష నియామకం ద్వారా సర్వీసులో చేరే వారికి మాత్రమే టెట్ ఉత్తీర్ణత తప్పనిసరి చేయబడింది. అంతకుముందే ఉపాధ్యాయులుగా పనిచేస్తూ 2010 తర్వాత ప్రమోషన్ పొందినట్లయితే వారికి టెట్ పేపర్ 2 ఉత్తీర్ణత అవసరమా లేదా అనేది ఆ ఉత్తర్వుల్లో స్పష్టపరచలేదనే ఉద్దేశంతో సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులెవరు టెట్ పరీక్ష వ్రాయలేదు హఠాత్తుగా టెట్ ఉత్తీర్ణులైతేనే పదోన్నతి అనటంతో పదోన్నతుల కోసం ఎదురు చూస్తున్న సీనియర్ టీచర్లకు అశనీపాతమైంది, పాఠశాల విద్యారంగ పరిస్థితి గందరగోళంగా మారింది. పోస్టులకు సరిపడా అభ్యర్థులు కూడా లభ్యమయ్యే పరిస్థితి లేదు.

# తండ్రిని హతమార్చిన కొడుకు



**వాజేడు, సెప్టెంబర్ 28, మనం న్యూస్ :** కలియుగంలో బంధాల మధ్య సంబంధాలు కరువవుతున్నాయి. మద్యానికి బానిసైన ప్రజలు, యువత మానవత్వం విస్మరించి బంధాల విలువలు మరిచి మూర్కత్వంగా ప్రవర్తిస్తూ భవిష్యత్తును అంధకారంగా మార్చుకుంటున్నారు. కొద్ది నెలల క్రితమే వాజేడు మండలంలో ఇప్పగూడెం గ్రామంలో అన్నను హతమార్చి కటకటాల పాలైన తమ్ముడు విషయం మరవకముందే ఇదేతరహాలు ఇంకో సంఘటన చోటు చేసుకోవడం బాధాకరం.మద్యానికి బానిసైన తండ్రిని గొడ్డలితో నరికి హతమార్చిన ఘటన బుధవారం రాత్రి సుమారు 8:30 గంటల సమయంలో చోటుచేసుకునగా ఆ వివరాలు స్థానిక ఎస్సై జి రమేష్ గురువారం వెల్లడించారు. చిన్న గొల్లగూడెం, పేరూరు గ్రామా నివాసి గిరిజన కుటుంబానికి చెందిన వ్యవసాయ కూలీ అయిన బంధం రాములు తండ్రి నాగయ్య వయసు 50 సంవత్సరాలు అనే వ్యక్తి గత కొద్ది సంవత్సరాలుగా మధ్యాహ్నం ప్రతిరోజు మద్యం సేవించి భార్య నాగచంద్ర, కొడుకును అకారణంగా తిడుతూ గొడవ పెట్టేవాడు. నిత్యం తాగి తన భార్యను కొడుకును తిడుతుండటంతో అతని కొడుకు బంధం నరేష్ తండ్రి రామయ్య, 26 సంవత్సరాలు అను అతడు తన తండ్రిని చంపితే గాని ఈ బాధలు తప్పవని నిర్ణయించుకున్నాడు. యధావిధిగా మద్యం సేవించి గొడవకు దిగిన తండ్రిని సెప్టెంబర్ 27 బుధవారం రాత్రి 8:30 గంటల సమయంలో తన తండ్రిని తలమీద గొడ్డలితో నరకడంతో తీవ్ర రక్తస్రావానికి గురై మరణించారు. కాగా స్థానిక ఎస్సై జి రమేష్ నిందితుడు బంధం రమేష్ పై పాలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# చంద్రబాబు అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం

**-టిడిపి జిల్లా కార్యదర్శి మోటం శ్రీనివాస్, మోహన్ నాయక్**



**స్టేషన్ఘన్పూర్, సెప్టెంబర్ 28, మనం న్యూస్ :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. రెండు రాష్ట్రాలు విడిపోయిన తర్వాత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఆ రాష్ట్ర ప్రజలకు సేవ చేశాడని జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత కుట్రపూరితంగా చంద్రబాబు నాయుడును అరెస్ట్ చేసి ఎటువంటి ఆధారాలు లేకుండా ఒక నియంత లాగా ఆయన పెళ్లి రోజున అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఎస్సీ సెల్ జనగామ జిల్లా కార్యదర్శి మూటం శ్రీనివాస్ ఎస్టీ సెల్ జిల్లా నాయకులు మోహన్ నాయకులు తీవ్రంగా విమర్శించారు. స్టేషన్ఘన్పూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒక దుర్బుద్ధితో జగన్మోహన్ రెడ్డి చంద్రబాబు నాయుడు నీ అరెస్టు చేయడం ఎటువంటి ఆధారాలు లేకుండా ఒక సంస్థలో కోట్ల రూపాయలు దాచుకున్నాడని నేరుగా చెప్పడం ఎటువంటి ఆధారాలు చూపకుండానే రాత్రికి రాత్రి ఆయన పెళ్లి రోజున అరెస్టు చేయడాన్ని తెలంగాణ ప్రజలు కూడా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని ఆయన అన్నారు. చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యంలా బయటికి వస్తాడని మచ్చలేని నాయకుడు దేశంలోనే ఒక నెంబర్ వన్ నాయకుడు ఇలాంటి నాయకుని అరెస్టు చేయించి కుట్రపూరితమైనటువంటి నీచమైనటువంటి సంస్కృతిని జగన్మోహన్ రెడ్డి నిరూపించుకున్నాడని ఆ రాష్ట్ర ప్రజలు ఆ రాష్ట్ర మహిళలు పెద్ద ఎత్తున ఆయనకు స్వాగతం పలుకుతూ ఆయనకు మద్దతు తెలుపుతూ ఉన్నారని అటువంటి నాయకుడిని మరెప్పుడు మనం చూడలేమంటూ రాష్ట్రంలోనే కాకుండా వివిధ రాష్ట్రాలలో దేశంలోనే చంద్రబాబు నాయుడు కి ఉన్నటువంటి కీర్తిని జీవించుకోలేకపోయాడని ఆయన అన్నారు హైదరాబాదులో హైటెక్ సిటీని ఏర్పాటు చేయడంతో పాటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లోని ఎంతో అభివృద్ధి చేసిన ఘనత ఆయనకు దక్కినదని అటువంటి నాయకుడిని చట్టాలను ఆయన చేతిలోకి తీసుకొనడం ఎంతవరకు సమంజసం మన్నారు అధికారులు ఈరోజు ఉంటారు రానున్నది ఆంధ్రప్రదేశ్లో చంద్రబాబు నాయుడుని ప్రభుత్వమని అప్పుడు అధికారుల పైన తప్పకుండా చర్యలు తప్పవని వారన్నారు తెలంగాణ ప్రజలు చంద్రబాబు నాయుడు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నారని ఎవరెన్ని కుట్రలో కుతంత్రాలు చేసినా కూడా తెలంగాణ ప్రజలు ఆయనకు వెన్నంటి ఉంటారని ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని వారు అన్నారు సమావేశంలో బాలాజీ లక్ష్మణ్ లాలు తో పాటు పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు

# వెల్లివిరిసిన మత సామరస్యం

**-హంసాత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జన భక్తులకు వాటర్ బాటిల్స్ పంపిణీ**

**-హిందూ ముస్లిం ఐక్యతకు నిదర్శనం**

**- ఏసీపీ దేవేందర్ రెడ్డి**



**జనగామ, సెప్టెంబర్ 28, మనం ప్రతినిధి :** జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ చౌరస్తాలో హంసాత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జనానికి వచ్చే భక్తులకు వాటర్ బాటిల్ పంపిణీ చేసి తమాద్రై నా శైలిలో భేష్ అనిపించుకున్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏసిపి కె దేవేందర్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం ఏసీపీ హంసాత్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మహమ్మద్ యాకుబ్ పాషా ని అభినందించారు. ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ జనగామ ప్రాంతంలో హిందూ ముస్లింలు అన్నదమ్ముల వలే కలిసి ఉంటారని దానికి నిదర్శనమే ఈ కార్యక్రమము అని ఇలాగే ఎల్లప్పుడూ అందరూ కలిసిమెలిసి ఉండాలని అన్నారు . అనంతరం ఈ కార్యక్రమంకు బిజెపి జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంతరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ బోట్ల శ్రీనివాస్ హాజరై వాటర్ బాటిల్స్ స్వీకరించి అక్కడ ఉన్న ముస్లిం సోదరులను అభినందించడంతో ఈ కార్యక్రమం ఒక ప్రత్యేకతను చాటుకుంది. గణేష్ నిమజ్జనానికి వచ్చే భక్తులకు వాటర్ పంపిణీ చేస్తున్నందుకు విశ్వ హిందూ పరిషత్ వారు హం సాత్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మహమ్మద్ యాకుబ్ పాషాను శాలువాతో సత్కరించి వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్ మీసా జిల్లా అధ్యక్షులు అంకుశావాలి, మదీనా మజీద్ అధ్యక్షులు అబ్దుల్ మతిన్ అథర్, ఎండి జలీల్, ఆర్టిసి కాలనీ ముస్లిం యువజన నాయకులు మహమ్మద్ అక్బర్, అబ్దుల్ రహీం, రియాజ్, మహమ్మద్ ఇస్మాయిల్, మహమ్మద్ సలీం, మహమ్మద్ బాబా, మహమ్మద్ ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్ల పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే చల్లా..ఎమ్మెల్సీ పోచంపల్లి

**-రూ.5 కోట్ల 44 లక్షలతో నూతన రోడ్ల నిర్మాణ పనులకు శంఖుస్థాపన**



**పరకాల, సెప్టెంబర్ 28, మనం న్యూస్ :** పరకాల మండలం వెంకటపూర్, నాగారం గ్రామాలలో పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర వికలాంగుల సంస్థ చైర్మన్ వాసుదేవ రెడ్డి పర్యటించారు. పర్యటనలో భాగంగా రూ.2 కోట్ల 24 లక్షలతో వెంకటాపూర్ నుండి లక్ష్మీపురం, రూ.1 కోటి 80 లక్షలతో నాగారం నుండి మల్లక్కపేట, రూ.1 కోటి 40 లక్షలతో నాగారం నుండి పైడిపల్లి వరకు నూతనంగా నిర్మించనున్న బిటి రోడ్డు పనులు ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, సొసైటీ, మార్కెట్ చైర్మన్లు, కమిటీ సభ్యులు, ,రైతుబంధు కన్వీనర్లు, సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వరికోల్ గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే చల్లా, ఎమ్మెల్సీ పోచంపల్లి









**-రూ. 3 కోట్ల 90 లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన..**

**నడికూడ, సెప్టెంబర్ 28, మనం న్యూస్ :** నడికూడ మండలం వరికోల్ గ్రామంలో గురువారం ఉదయం పరకాల శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి పర్యటించారు. పర్యటనలో భాగంగా గ్రామంలో ఏపిఎల్ హెల్త్ కేర్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కుట్టుమిషన్ శిక్షణా కేంద్రం, గ్రామంలో రూ.3 కోట్ల 90 లక్షలతో వరికొల్ నుండి హైబోత్ పల్లి, వరికొల్ నుండి చర్లపల్లి వరకు నూతనంగా నిర్మాణం చేపట్టనున్న బిటి రోడ్డు పనులకు శంఖుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, సొసైటీ, మార్కెట్ చైర్మన్లు, కమిటీ సభ్యులు, రైతుబందు కన్వీనర్లు, సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సిరిపురం గ్రామానికి రాష్ట్రస్థాయి అవార్డు

**-ఘనంగా సన్మాన వేడుకలు**



**లింగాల ఘనపురం, సెప్టెంబర్ 28, మనం న్యూస్ :** స్వచ్ఛ సర్వేక్షన్ 2023లో సిరిపురం గ్రామానికి జిల్లా.రాష్ట్ర స్థాయి అవార్డు పొందటంతో గ్రామంలోని ప్రజలు. ప్రజాప్రతినిధులు. అధికారులు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఎంపిటిసి బర్ల మాధవి కుమార్ అన్నారు .ఈ అవార్డు కు కృషి చేసిన గ్రామ సర్పంచ్. కార్యదర్శి,ఏఎన్ఎం,ఆశవర్కర్లు. అంగన్వాడీ టీచర్స్,విఓ,పరిశుద్ధ కార్మికులను గురువారం ఎంపిటిసి బర్ల మాధవి కుమార్ ఘనంగా సన్మానించారు.అనంతరం ఎంపిటిసి మాట్లాడుతూ గ్రామానికి జాతీయ స్థాయిలో అవార్డు రావాలని కోరుకున్నారు.అదేవిధంగా ఎంపిటిసిని సన్మానిచ్చారు

## రక్తదాన శిబిరం విజయవంతం




**పరకాల, సెప్టెంబర్ 28, మనం న్యూస్ :** ముహమ్మద్ ప్రవక్త పుట్టినరోజు సందర్భంగా యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతం అయ్యింది. పరకాల పట్టణం గవర్నమెంట్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో " మిలాద్ ఉన్ నబీ ముహమ్మద్ ప్రవక్త పుట్టిన రోజు ( స.అ.వ ) సందర్భంగా " రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఈ రక్తదాన శిబిరానికి ముఖ్యఅతిథిగా గవర్నమెంట్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ పరకాల సూపరింటెండెంట్ డాక్టర్ గౌతమ్ చౌహాన్, బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ అరుణ్ కుమార్ ప్రారంభించడం జరిగింది. బ్లడ్ మోటివేటర్ ఎస్కె ముస్తఫా, ఎండి సాదిక్ అలీ, బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్, పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ), కొత్తకొండ అరుణ్ కుమార్ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. సూపరింటెండెంట్ డాక్టర్ గౌతమ్ చౌహాన్, బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ అరుణ్ కుమార్ రక్తదాతలకు సర్టిఫికెట్లు ఇవ్వడం జరిగింది. యువత సామాజిక సేవా కార్యక్రమాలలో, ముఖ్యంగా రక్తదాన చైతన్య కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొనాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ రక్తదాన శిబిరంలో 25 యూనిట్ల రక్తాన్ని సేకరించి గవర్నమెంట్ కమ్యూనిటీ హెల్త్ బ్లడ్ సెంటర్ పరకాల కు ఇవ్వడం జరిగింది. రక్తదానం చేసిన ప్రతి ఒక్క రక్తదాతకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్, బ్లడ్ మోటివేటర్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు), బ్లడ్ మోటివేటర్ ఎస్కె ముస్తఫా, కానిస్టేబుల్ బొట్టు కమలాకర్, కోలా రాజేష్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్, అలువల పృథ్వి, మునిగాల రాంప్రసాద్, ఉప్పరపల్లి రాజ్ కుమార్, వసీం అక్రం, సదిక్ అలీ, ఖదీర్ రాజా, అబ్దుల్ కలీం పాషా, ఫిరోజ్, సాంబరాజు, ఇర్ఫాన్ షరీఫ్, ఫిరోజ్ షరీఫ్, అరిఫ్, అబ్రార్, గౌస్, జీయ, సమీర్, రంజిత్, అఫ్తబ్, సుల్తాన్ పాషా, ఆశ్వక్, కిషోర్, రాజు, ముస్తఫా, బత్తుల అన్ను, దేవిక, జుబెద, సృజన, పాలకుర్తి విష్ణు, లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ (హైకోర్ట్ అడ్వకేట్), చెలిమల్ల అశోక్ కుమార్, తూనం రాము, సిఐఎస్ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్, మోడెం రాజశేఖర్ గౌడ్, నాగవెల్లి కార్తిక్, పరకాల బ్లడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.



# గణపయ్యను గంగమ్మ ఒడిలోకి పంపిన ఎమ్మెల్యే నరేందర్ దంపతులు





## -డప్పు చప్పుల్ల మధ్య అంగరంగ వైభవంగా సాగిన లంబోదరుని నిమజ్జనం

**వరంగల్ పోచమ్మమైదాన్, సెప్టెంబర్ 28, మనం న్యూస్ :** వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ క్యాంపు కార్యాలయంలో నవరాత్రులు పూజలందుకున్న గణనాదుని నిమజ్జనం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. డప్పు చప్పుల్లు అంగరంగ వైభవంగా వేడుకగా గణనాదున్ని బుధవారం అర్ధరాత్రి చిన్న వడ్డేపల్లి చెరువుకు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ దంపతులు తరలించి గణపయ్యను గంగమ్మ ఒడిలోకి పంపారు.





# ఈ పీక(బూరకో) స్టోరీ ఉంది మీకు తెలుసా





**వరంగల్ పోచమ్మ మైదాన్, సెప్టెంబర్ 28, మనం న్యూస్ :** చిత్రం భళారే విచిత్రం ఎంటనుకుంటున్నారా గణేష్ నిమజ్జనం సందర్భంగా బుధవారం అర్ధరాత్రి ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ నిమజ్జన ఏర్పాట్లను పర్యవేక్షించడానికి దేశాయిపేట లోని చిన్న వడ్డేపల్లి చెరువుకు వెళ్లారు అయితే అక్కడ పనులను పర్యవేక్షణలో ఉన్న ఎమ్మెల్యే కు పలువురు పిల్లలు, పెద్దలు పీక (బూర) ఊదుతూ తారసపడ్డారు అయితే ఎమ్మెల్యేకు అది నచ్చి అక్కడే ఆ బూరను కొనుగోలు చేసి తదుపరి ఉర్సు చెరువు వద్దకు వెళ్లారు అక్కడ నిమజ్జన ఏర్పాట్లు చూస్తున్న ఎమ్మెల్యే వద్దకు చిన్నారితో కలిసి ఫోటో దిగడానికి ఓ కుటుంబం వచ్చారు అయితే బాధగా ఉన్న చిన్నారి ముఖాన్ని గమనించిన ఎమ్మెల్యే ఏమైంది పాప ఎందుకు అలా ఉన్నావ్ అని అడిగారు తనకు బూర కావాలని ఏడుస్తుంది సార్ అంటూ ఎమ్మెల్యే కు బదులిచ్చారు ఆ కుటుంబం వెంటనే ఎమ్మెల్యే తాను చిన్న వడ్డెపల్లి చెరువు వద్ద కొన్న బూరను ఆ చిన్నారికి అందించడమే కాదు ఆ చిన్నారితో కలిసి బురను ఊది కాసేపు సందడి చేసారు. అయితే ఇదంతా గమనిస్తున్న అక్కడున్న ప్రజలు ఎమ్మెల్యే సాదా సీదాగా ఉంటారని తెలుసు కానీ మరి ఇంతలా ఉంటారనుకోలేదంటూ తదేకంగా చర్చించుకున్నారు. తినే ప్రతి గింజ మీద వారి పేరు రాసి ఉంటుందంటారు కదా అలానే ఆ బూరపై ఆ పాప పేరు రాసి ఉందనుకుంటా ఎక్కడో వడ్డేపల్లి చెరువు దగ్గర అనుకోకుండా ఎమ్మెల్యే కొన్న బూర ఉర్సు వద్ద పాప చేతిలోకి చేరిందంటే ఆ పాప పేరు రాసున్నట్టే కదా మరి...

# మంత్రి కేటీఆర్‌కు ఆహ్వానం పలికిన ఎమ్మెల్యేలు నరేందర్, వినయ్ భాస్కర్



**వరంగల్, సెప్టెంబర్ 28, మనం న్యూస్ :** వరంగల్ చాంబర్ ఆఫ్ కామర్స్ 75 వసంతాలు పూర్తి చేసుకున్న తరుణంలో ఏనుమాముల మార్కెట్ కు రావాల్సిందిగా హైదరాబాద్ లో ఐటి, పురపాలన శాఖ మంత్రి కేటీఆర్ ని ప్రభుత్వ చీఫ్ విప్ వినయ్ భాస్కర్, ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఎమ్మెల్యే ల వెంట ఛాంబర్ ఆ కామర్స్ వైస్ ప్రెసిడెంట్ మోగిలి చంద్రమోగిలి, కోశాధికారి ఆలే సంపత్, చిల్లి సెక్షన్ ప్రెసిడెంట్ కరాని రాజు ఉన్నారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన మంత్రి కేటీఆర్ అక్టోబర్ 6 వ తేదీన పలు అభివృద్ధి శంకుస్థాపన పనుల ప్రారంభోత్సవానికి వరంగల్ విచ్చేస్తున్నామని ఎమ్మెల్యే నరేందర్ కోరిక మేరకు ఎనమాముల మార్కెట్ కు తప్పకుండా హాజరవుతానని మంత్రి కేటీఆర్ తెలిపారు.

# మంత్రి హరీశ్ రావుకు ఆహ్వానం పలికిన కలెక్టర్, ఎమ్మెల్యే పెద్ది దంపతులు



**నర్సంపేట, సెప్టెంబర్ 28, మనం న్యూస్ :** నర్సంపేట ప్రభుత్వ మెడికల్ కాలేజి నిర్మాణ పనులకు శంకుస్థాపన కోసం గురువారం నర్సంపేటకు విచ్చేసిన మంత్రి హరీశ్ రావు ని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య, ఎమ్మెల్యే పెద్ది దంపతులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి సాదరంగా ఆహ్వానం పలికారు. ఆహ్వానం పలికిన వారిలో ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.

# మంత్రి హరీష్ రావుకు స్వాగతం పలికిన కలెక్టర్ ప్రావీణ్య

**నర్సంపేట, సెప్టెంబర్ 28, మనం న్యూస్ :** మంత్రి హరీష్ రావు నర్సంపేట




పర్యటన సందర్భంగా వరంగల్ జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య మంత్రి ని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.

## మరొక్కసారి అవకాశం ఇవ్వండి

# అభివృద్ధి చేసి చూపిస్తా

**మొదటి పేజీ తరువాయి....**

అంతా కలిసికట్టుగా పని చేయాలి అప్పుడే మన విజయం తద్యమంటూ స్టేషన్గన్పూర్ నియోజకవర్గ టిఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి మరోసారి కార్యకర్తలను నాయకులను ప్రజలను కోరారు. కె ఆర్ గార్డెన్లో ఏర్పాటుచేసిన సభకు అక్కడి ఎంపిటిసి బోర్ల లతా శంకర్ అధ్యక్షతన జరిగినటువంటి సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కడియం శ్రీహరి మాట్లాడుతూ రానున్నది ఎన్నికల సమయం జాగ్రత్తగా ఉండాలి కాంగ్రెస్ దీటుగా ఉండాలి బిజెపికి మనకు పోటీ కాదు సమన్వయంతో పని చేస్తేనే గెలుపు తథ్యం అంటూ ఆయన అన్నారు నేను 1994లో గెలిచిన తర్వాత ఈ నియోఖరుగోలు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశాను నిధులు కేటాయించాను మల్లన్న గండి పెద్ద చెరువు 132 కెవిఎస్ సబ్ చేశాను జూనియర్ కాలేజీ పోలీస్ స్టేషన్ మోడల్ కాలనీ ఆర్టీసీ డిపో కోసం ప్రయత్నం ఇలాగా చెప్పుకుంటూ పోతే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసిన ఘనత కడియం శ్రీహరికి దక్కుతుందని ఈరోజు అవినీతికి పాల్పడలేదని ఆయన అన్నారు. పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు మహిళా సంఘం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు వారికి నా నిధులనుండి తప్పకుండా మహిళా భవనం ఏర్పాటుకు నిధులు కేటాయిస్తానని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బిలేదే వెంకన్న, బూర్లశంకర్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి గుర్రం పాతి కుమార్, శ్రీనివాస్, మాజీ సర్పంచి లక్ష్మి వంగ శ్రీనివాస్, పార్సి కృష్ణారావు, రజాక్, యాదవ్, దశరథం, భూర్ల రాజు, మాజీ ఎంపిటిసి శ్రీనివాస్, చిగురు విజయకుమార్. చిన్ని. డాక్టర్ ఉమా శంకర్, కృష్ణ, బుచ్చిబాబు, మాజీ ఎంపిటిసి వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ ప్రభాకర్, తమ్మడపల్లి ఐ బాబు, పలువురు పద్మశాలి సంఘం నాయకులు, ముస్లిం నాయకులు, నాయి బ్రాహ్మణ సంఘం, రజక సంఘం, వ్యాపారస్తులు, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు. మున్నూరు కాపు సంఘం నాయకులు కడియం శ్రీహరికి శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు

## మిలాద్ ఉన్ నబి సందర్భంగా

# మహా అన్నదానంలో పాల్గొన్న ఎమ్మెల్యే నరేందర్










**మొదటి పేజీ తరువాయి....** వెల్ఫేర్ సొసైటీ జబ్బార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నన్నపునేని ముస్లిం సోదరీమణులకు వస్త్రాలను అందించారు. తదనంతరం శంభునిపేట వాస్తవ్యులు అమీర్ పాషా ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి హాజరై రక్తదానం చేసిన ప్రతి ఒక్కరిని అభినందించి సర్టిఫికెట్స్ అందజేశారు. కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి గౌడ్, కుడా డైరెక్టర్ మోడెం ప్రవీణ్, హైమత్, జబ్బార్, నజీర్, సలాఉద్దీన్, ఫీరోజ్ పాల్గొన్నారు.

# తెలంగాణ వైద్య రంగం దేశానికి ఆదర్శం

**మొదటి పేజీ తరువాయి....** నర్సంపేట కు వైద్య కళాశాల మంజూరు అవుతుందని కలలో కూడా అనుకోలేదని, సీఎం కేసీఆర్ హయాంలో దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కళాశాల ఏర్పాటు అన్నారు..

కేసీఆర్ నాయకత్వంలో ఇంటింటికి మిషన్ భగీరథ ద్వారా స్వచ్ఛమైన మంచినీటి సరఫరా, ధాన్యం ఉత్పత్తి లో, మెడికల్ కళాశాలల ఏర్పాటు, రైతుబంధు, డాక్టర్లు ఉత్పత్తి అన్ని రంగాల్లో తెలంగాణా నంబర్ వన్ గా నిలిచిందని అన్నారు. గత సంవత్సరం 300 పడకల ఆసుపత్రికి శంకుస్థాపన చేశామని, రూ 183 కోట్లతో మెడికెల్ కాలేజ్ కు శంకుస్థాపన చేసుకున్నామని, సంవత్సరం లోగా మెడికల్ కాలేజ్ నిర్మించి ప్రారంభించుకుంటామని, 150 మంది డాక్టర్లు నిరంతరం నర్సంపేట ప్రజలకు వైద్యాన్ని అందిస్తారని తెలిపారు. గత 9 ఏళ్లలో 29 వైద్య కళాశాలలను ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. గతంలో డాక్టర్ల చదువుకు విదేశాలకు విద్యార్థులు వెళ్లేవారని, కానీ నేడు ఏ జిల్లా వారు ఆ జిల్లాలోనే కేవలం ఎల్కేజి ఫీజుతో ఎంబిబిఎస్ చదువుకోవచ్చని అన్నారు. పేదలకు వైద్యం అందించడమే సదుద్దేశంతో, ప్రతి లక్ష జనాభా కు 22 డాక్టర్లను చేస్తూ తెలంగాణ దేశంలోనే నంబర్ వన్ స్థానం లో ఉన్నదని, ఈ ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుందన్నారు. మెడికల్ కాలేజీల ఏర్పాటుతో పేదలకు విద్యతో పాటు వైద్యం కూడా అందుబాటులోకి వస్తుందని, రాష్ట్రంలో ప్రతి లక్ష జనాభాకు 22 ఎంబిబిఎస్, 7 పోస్టు గ్రాడ్యుయేట్ సీట్లు ఉన్నాయి అని మంత్రి హరీశ్ రావు వెల్లడించారు. ఇతర రాష్ట్రాల్లో వృద్దులకు ప్రతి నెల ఆసరా పెన్షన్ కేవలం 600 అందిస్తుంటే సీఎం కేసీఆర్ 2116 అందిస్తున్నామని, రూ 200 పెన్షన్ ను 2 వేలకు ముఖ్యమంత్రి కెసిఆర్ పెంచారని తెలిపారు. 37.5 కోట్ల రూపాయలతో 50 శాతం సబ్సిడీపై 52 వేల రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లు అందిస్తున్న గొప్ప పథకమని, ఈ సందర్భంగా ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిని అభినందించారు.

తెలంగాణ ప్రభుత్వం మున్నేరు, పాకాల, పెద్దవాగు మీద చెక్ డ్యామ్ 35 కిమి మేర నిర్మించి, నర్సంపేట నియోజకవర్గంలో లక్ష ఎకరాలకు




రెండు పంటలకు సాగునీటి సౌకర్యం, కల్పించడం జరిగిందని, కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా 50 వేల ఎకరాలు, దేవాదుల ప్రాజెక్టుకు ఇంటెక్ నిర్మించి ఎత్తిపోతల ద్వారా మరో 50 వేల ఎకరాలకు నిరందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దయాకర్ రావు మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గ ప్రజలు తెలంగాణ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిని విశ్లేషణ చేసుకోవాలని అన్నారు. రాష్ట్రంలో నర్సంపేటలో అత్యధికంగా 37.5 కోట్లతో సబ్సిడీపై వ్యవసాయ యంత్రాలు రైతులకు అందిస్తున్నారని తెలిపారు. నర్సంపేట నియోజకవర్గ పరిధిలో పంచాయతీ రాజ్ శాఖ ద్వారా రహదారుల ఏర్పాటు కు రూ 200 కోట్ల నిధులు కేటాయించామని చెప్పారు.

రాష్ట్ర గిరిజన, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గ ప్రజలకు మెడికల్ కళాశాల రావడం ఓ వరమని అన్నారు. ములుగు జిల్లా తర్వాత అత్యధిక పోడు పట్టాలు పంపిణీ చేసిన నియోజకవర్గం నర్సంపేట అని అన్నారు. ప్రజా సంక్షేమ పథకాలను పక్కగా అమలు చేస్తున్న ఘనత ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికు దక్కుతుందన్నారు.

శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గం పథకాల అమలులో జిల్లాలో అగ్రగామిగా నిలుస్తుందని, నర్సంపేట నియోజకవర్గానికి మెడికల్ కాలేజీ రావటం అంటే జీవితకాలం గుర్తుండిపోతుందన్నారు. వరంగల్ జిల్లాలో మల్టీస్పెషల్టి ఆసుపత్రి 24 అంతస్తులతో శరవేగంగా నిర్మించడం జరుగుతుందని, ఒకనాడు జిల్లాలో ఒకే ఒక్క మెడికల్ కాలేజీ ఉంటే ఈరోజు జిల్లాలో 7 మెడికల్ కాలేజీలు వచ్చాయంటే ప్రభుత్వం వైద్య రంగానికి ఎంత ప్రాధాన్యత నిస్తుందో గుర్తించాలన్నారు. అనేక రంగాల్లో తెలంగాణ అభివృద్ధి పథంలో ముందుకు పోతున్నదని అన్నారు.

మహబూబాబాద్ ఎంపీ మాలోత్ కవిత మాట్లాడుతూ మంజూరైన నర్సంపేట మెడికల్ కాలేజీలో నియోజకవర్గం తండాలోని విద్యార్థులు ఎంబిబిఎస్ చేయడానికి గొప్ప అవకాశం కల్పించిన మహోన్నత వ్యక్తి సీఎం కెసిఆర్ అని చెప్పారు. తండాలను గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్ది గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్లు సీఎం కేసీఆర్ కల్పించారని అన్నారు. ఎమ్మెల్యే పెద్ది మాట్లాడుతూ నర్సంపేటకు మెడికల్ కళాశాల మంజూరు చేసిన సీఎం కేసీఆర్, మంత్రి హరీష్ రావు, వైద్య కళాశాల స్థల దాత దొడ్డ మోహన్ రావు లకు కృతజ్ఞతలు తెలుపుతూ, నెక్కొండ, దుగ్గొండి ప్రభుత్వ ఆసుపత్రులను అప్డేట్ చేయాలని, స్పెషల్ డెవలప్మెంట్ క్రింద నియోజకవర్గానికి నిధులు కేటాయించాలని, గృహలక్ష్మి పథకం క్రింద నర్సంపేట నియోజకవర్గానికి అదనంగా రెండు వేల ఇళ్లు మంజూరు చేయాలని ఈ సందర్భంగా ఆయన మంత్రికి విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య, జెడ్పి చైర్మన్ గండ్ర జ్యోతి, ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి, చల్లా ధర్మారెడ్డి, ఆరురి రమేష్, మాజీ ఎంపీ సీతారాం నాయక్, అదనపు కలెక్టర్ అశ్విని తానజీ, మునిసిపల్ చైర్మన్లు, జెస్పిటిసిలు, ఎంపిపి లు, ఎంపిటిసి లు సర్పంచ్లు, సంబంధిత శాఖల జిల్లా, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.